RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
సెప్టెంబర్ : 13 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 219



2 లో

# జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా సైదా

# విపత్తు వేళ సహాయానికి ముందుకు రావడం అభినందనీయం




## - దామచర్ల కు విరాళాలు అందజేసిన వివిధ సంస్థలు

అగ్ని న్యూస్,ఒంగోలు (సెప్టెంబర్ 12): నగరంలోని మౌర్య హెూటల్ లో స్నేహ సేవిక సమితి సభ్యుల ఆధ్వర్యంలో విజయవాడ వరద భాదితుల సహాయార్థం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు,ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా విజయవాడ వరద బాధితులకు స్నేహ సేవిక సమితి సభ్యులు 5 లక్షలు, ఆచార్య రంగా కిసాన్ సంస్థ సభ్యులు లక్ష , భాగ్యనగర్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు లక్ష, కే వి నర్సింగ్ హాస్పిటల్ వారు లక్ష మొత్తం 8 లక్షల రూపాయలు అందజేశారు.పార్టీ కార్యాలయంలో జిల్లా మెప్మా సభ్యులు విజయవాడ వరద బాధితులకు 11,02,450 రూపాయల చెక్కును శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు కు అందజేశారు. ఈ సందర్బంగా జనార్దన్ మాట్లాడుతూ రాష్ట్రంలో భారీ ఎత్తున సంభవించిన వరదల వల్ల ఎదుర్కొంటున్న సమస్యలు తనను ఎంతో బాధకు గురి చేశాయని ,బాధితులకు మీరంతా ముందుకు వచ్చి సహాయం చేయడం చాలా మంచి విషయమని, ఇలాంటి విపత్తు సమయంలో అందరూ ముందుకొచ్చి సహాయం చేయాలని కోరారు.

## గిద్దలూరు ప్రాంతం లో

# దొంగల హల్చల్

## - అరికట్టడంలో వైఫల్యం




అగ్ని న్యూస్,గిద్దలూరు (సెప్టెంబర్ 12): నియోజకవర్గం పరిధిలో గత వారం రోజుల నుండి ఇళ్లల్లో చోరీలు, గుళ్ళల్లో చోరీలు జరుగుతున్నా అధికారులు ఒక కేసును కూడా చేధించలేదని గిద్దలూరు నియోజకవర్గ ప్రజలు అంటున్నారు.ఈ దొంగలు లోకల్ దొంగలా..లేక మన నియోజకవర్గం లో దొంగల ముఠా దిగిందా అనే అనుమానాలతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఏది ఏమైనా గత వారం నుండి గిద్దలూరు నియోజకవర్గం లో మండలాలు మార్చి మార్చి దొంగతనాలు జరుగుతూనే ఉన్నాయి.గడిచిన రెండు నెలలలో గిద్దలూరు పట్టణంలో వరుస దొంగతనాలు జరిగాయి.మళ్లీ గత వారం నుండి మళ్లీ గిద్దలూరు సర్కిల్ పరిధిలోని రాచర్ల, కొమరోలు, బేస్తవారిపేట లలో దొంగతనాలు మొదలయ్యాయి.పోలీస్ వారు వీరిపై నిఘా పెట్టి ఈ దొంగతనాలు చేసే ముఠాను పట్టుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# అర్ధవీడు మాజీ సర్పంచి మునగాల రామిరెడ్డి మృతి



అగ్ని న్యూస్,కంభం (సెప్టెంబర్ 12) : అర్ధవీడు మాజీ సర్పంచ్ మునగాల రామిరెడ్డి (89) గురువారం ఉదయం 10 గంటలకు తుది శ్వాస విడిచారు. వీరి అంతిమ సంస్కారం శుక్రవారం ఉదయం 10 గంటలకు అర్ధవీడు లో జరుగుతుంది అని ఆయన కుమారుడు, మార్కాపురం జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల హెచ్ ఎం మునగాల చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.రామిరెడ్డి మృతి విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు, మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి లు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# అడవి పంది దాడిలో వ్యక్తికి తీవ్ర గాయాలు



అగ్ని న్యూస్,పెద్ద దోర్నాల, (సెప్టెంబర్ 12): మండల పరిధిలోని కొత్తూరు గ్రామ పరిసరాలలో వ్యవసాయ పనుల నిమిత్తం కోసం పొలానికి వెళ్లిన వ్యక్తిపై అడవి పంది దాడి చేయడం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. కొత్తూరు గ్రామానికి చెందిన ఏరువ జయ రామిరెడ్డి అనే వ్యక్తి తమ పొలములో పత్తి

2 లో

## జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా సైదా

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్, పొదిలి (సెప్టెంబర్ 12): ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పొదిలి పట్టణానికి చెందిన షేక్ సైదా నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం విజయవాడలోని ఆంధ్ర రత్న భవన్లో పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, సైదాకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని షర్మిల, సైదాకు సూచించారు. అనంతరం సైదా మాట్లాడుతూ మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటు, వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేయడం వంటి డిమాండ్లపై కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని స్పష్టం చేశారు. తనను జిల్లా అధ్యక్షులుగా నియమించిన షర్మిలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## అడవి పంది దాడిలో వ్యక్తికి తీవ్ర గాయాలు

మొదటి పేజీ తరువాయి

పంటను తీస్తుండగా,దట్టమైన పైరు లో ఉన్న అడవి పంది ఆయనపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. క్షతగాత్రుడిని వెంటనే దోర్నాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా వైద్యులు ప్రథమచికిత్స అందించిన అనంతరం మెరుగైన వైద్య చికిత్స కొరకు మార్కాపురం తరలించారు. విషయం తెలుసుకున్న అటవీశాఖ రేంజ్ అధికారి విశ్వేశ్వరరావు క్షతగాత్రుడినిసందర్శించి క్షతగాత్రుడికి ప్రభుత్వ పరంగా వైద్య ఖర్చులకు వచ్చేటువంటి పరిహారమును వచ్చే విధంగా చూస్తామని బంధువులకు తెలిపారు.

## బలమైన నాయకత్వం కోసం ప్రజలు బిజెపి సభ్యత్వం తీసుకోవాలి



అగ్ని న్యూస్,గిద్దలూరు (సెప్టెంబర్ 12): బిజెపి జిల్లా అధ్యక్షులు పి వి శివారెడ్డి పిలుపు మేరకు గిద్దలూరు అసెంబ్లీ పరిదిలో గురువారం పట్టణము లోని ఎరుకల కాలనీ లో గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యం లో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు మాట్లాడుతూ దేశానికి పేరుప్రతిష్టలను తీసుకు వచ్చిన ,అభివృద్ధి పదంలో నడిపిస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలో సభ్యత్వం తీసుకొని దేశ ఆర్థికాభివృద్ధి లో బలమైన నాయకత్వం కోసం ప్రజలు భారతీయ జనతా పార్టీ సభ్యత్వం తీసుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఎస్సీ మోర్చ ఇంఛార్జి బందారి జయ ప్రసాద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన జీవితానికి పౌష్టికాహారం అవసరం



### - ఐసిడిఎస్ సూపర్వైజర్ నీలోఫర్ బేగం

అగ్ని న్యూస్,బేస్తవారిపేట (సెప్టెంబర్ 12): ఆరోగ్యవంతమైన జీవితానికి పౌష్టికాహారం ఎంతో అవసరమని ఐసిడిఎస్ సూపర్వైజర్ నీలోఫర్ బేగం తెలిపారు. గురువారం మండలంలోని చెట్టిచెర్ల గ్రామ అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవ కార్యక్రమం నిర్వహించారు. గర్భవతులు, బాలింతలకు, తల్లులకు సమావేశం నిర్వహించి గర్భంలోని శిశువు ఎదుగుదల నుండి జన్మించే వరకు ఆ తర్వాత పెరుగుతున్న పిల్లలకు తగినంత పోషకాహారం అందించడం వలన ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావని తెలిపారు. రక్త హీనత, పర్యావరణ పరిరక్షణ, వ్యక్తిగత పరిశుభ్రత వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఆరోగ్య సిబ్బంది శశికళ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో అందించే పౌష్టికాహారాన్ని హక్కు దారులు అందరు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఏఎన్ఎం సుభాషిని, సచివాలయ సిబ్బంది డి పుష్పాంజలి, అంగన్వాడీ టీచర్లు పద్మజ, బి రేజీనా, ఆయాలు, తల్లులు పాల్గొన్నారు.

## ఈనెల 20 న మండల సర్వసభ్య సమావేశం



### - ఎంపీడీవో నాసర్ రెడ్డి

అగ్ని న్యూస్,పెద్ద దోర్నాల (సెప్టెంబర్ 12): ఈనెల 20న దోర్నాల మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో నాసర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ గుమ్మ పద్మజ ఆధ్వర్యంలో జరిగే ఈ సమావేశంలో అందరూ సర్పంచ్ లు,ఎంపీటీసీలు, జడ్పిటిసి సంబంధిత శాఖల అధికారులు తగు సమాచారంతో హాజరుకావాలని కోరారు.

పంతులు మెస్

ఆర్టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

## పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం



### - సి డి పి ఓ సుశీల దేవి

అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 12): పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని సిడిపిఓ సుశీల దేవి తెలిపారు. పౌష్టికాహార మాసోత్సవాల సందర్భంగా గురువారం పట్టణంలోని గౌతమ్ కళాశాల ఏరియాలోని కోడ్ నెంబర్ 44 అంగన్వాడి కేంద్రంలో మాసోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పౌష్టికాహారం తీసుకునే చిన్నారులకు, బాలింతలకు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని సిడిపిఓ సూచించారు. ఈ కార్యక్రమానికి వార్డు కౌన్సిలర్ బుస్సెట్టి నాగేశ్వరరావు, సూపర్వైజర్ కే రమాదేవి, అంగన్వాడీ కార్యకర్తలు ఎం వి ధనలక్ష్మి, ఆయాలు, సచివాలయం,సిబ్బంది పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్ త్రివినాగ్ ను కలిసిన ఏపియుడబ్ల్యూజే ప్రతినిధులు



అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 12): మార్కాపురం డివిజన్ నూతన సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట్ త్రివినాగ్ ను ఏపీ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపియుడబ్ల్యూజే)ప్రతినిధి బృందం గురువారం తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలసి అభినందనలు తెలిపారు. సబ్ కలెక్టర్ ను కలిసిన వారిలో ఏపియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఎన్ వి రమణ, వార్త బ్రాంచి మేనేజర్ మూల అల్లూరి రెడ్డి, ఐజేయు మాజీ సభ్యులు జి ఎల్ నరసింహ రావు,కెవి సత్యనారాయణ, జిల్లా యూనియన్ సహాయ కార్యదర్శి బంకా శ్రీనివాసరావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డి. మోహన్ రెడ్డి,ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ కె బాజీవలి, జిల్లా కోశాధికారి డి.బాబి, జిల్లా కమిటీ సభ్యులు ఎస్ కె అన్ను, మల్లికార్జున రెడ్డి,ఎస్ కె బషీర్, మల్లికార్జున, శేఖర్, ఎస్ కె రఫీ, సికిందర్, వై.సుబ్బారావు, అంకయ్య తదితరులు ఉన్నారు.

## సచివాలయాన్ని తనికి చేసిన కమిషనర్



అగ్ని న్యూస్ గిద్దలూరు, (సెప్టెంబర్ 12): పట్టణం లోని కోటగడ్డ సచివాలయాన్ని నగర పంచాయతీ కమీషనర్ వెంకట దాసు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయానికి వివిధ సమస్యలపై వచ్చే అర్జీ దారులకు మెరుగైన సేవలు అందించాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. సచివాలయ సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గిద్దలూరు నగర పంచాయతీ ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే తనను నేరుగా కలవవచ్చని కమీషనర్ వెంకట దాసు తెలిపారు.

## నామినేటెడ్ పోస్టు కు అవకాశం కల్పించండి



అగ్ని న్యూస్,అమరావతి(సెప్టెంబర్ 12) : శాసన మండలి మాజీ చైర్మన్, టిడిపి రాష్ట్ర సీనియర్ నాయకులు మహమ్మద్ షరీఫ్ ను మార్కాపురం పట్టణానికి చెందిన టిడిపి నాయకులు పటాన్ హుస్సేన్ ఖాన్ గురువారం టిడిపి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాను గత రెండున్నర దశాబ్దలుగా శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి నాయకత్వంలో టిడిపిలో చురుకైన పాత్ర పోషిస్తూ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశానని, కావున ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గా లేక మైనారిటీ కమిషన్ సభ్యునిగా అవకాశం కల్పించాలని కోరుతూ ఆయన షరీఫ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు పటాన్ హుస్సేన్ ఖాన్ మాట్లాడుతూ టిడిపి పార్టీలో క్రమశిక్షణ గల కార్యకర్తగా పని చేశానని చెప్పారు. పార్టీ ప్రతిపక్షంలో వున్నప్పుడు కూడా పార్టీ పిలుపు మేరకు ప్రతి కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేశామని ఆయన అన్నారు అలాగే 2014 నుండి 2019 వరకు టిడిపి అధికారంలో వున్నప్పుడు ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకొని వెళ్లడం జరిగిందని గుర్తు చేశారు. పార్టీ అభివృద్ధికి కోసం అంకిత భావంతో పనిచేసిన వారికి టిడిపిలో ఎప్పుడు తగిన గుర్తింపు, గౌరవం వుంటుందని ఆశిస్తున్నానని, అందులో భాగంగా తనకు నామినేటెడ్ పదవి వస్తుందని ఆశాభావంతో వున్నట్లు టిడిపి మైనారిటీ నాయకులు పటాన్ హుస్సేన్ ఖాన్ పేర్కొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## విదేశాల్లో రాహుల్ వ్యాఖ్యలు సిగ్గు చేటు



### - బీజేపీ నాయకులు డా.ఏలూరి

అగ్ని న్యూస్,అమరావతి(సెప్టెంబర్ 12) : ప్రపంచ వేదికల మీద కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ భాష పరంగా, ప్రాంత పరంగ, మత పరంగ, రిజర్వేషన్ల గురించి దేశ వ్యతిరేక మాటలు మాట్లాడటం, దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని చూసే శక్తులకు అండగా నిలవడం తీవ్ర దిగ్భ్రాంతికరం అని బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్ర రెడ్డి అన్నారు. విదేశీగడ్డపై భారత వ్యతిరేక వ్యాఖ్యలు చేయడం ద్వారా దేశానికి ఏమని సందేశం ఇస్తున్నారు? ఇలా బాధ్యతలేకుండా మాట్లాడుతూ దేశ భద్రత, మనోభావాలను దెబ్బతీస్తున్నారు అని అన్నారు. తక్షణమే రాహుల్ గాంధీ భారత ప్రజలకు క్షమాపణలు చెప్పి తీరాలి అని డాక్టర్ ఏలూరి డిమాండ్ చేశారు.

## కమ్యూనిస్టు నాయకుడు సీతారాం ఏచూరి కన్నుమూత



అగ్ని న్యూస్,న్యూఢిల్లీ: సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి (72) కన్నుమూశారు. ఢిల్లీ ఎయిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆయన మృతి చెందినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతూ ఆయన మృతి చెందారు.రాజ్యసభ ఎంపీగా సుదీర్ఘకాలం పనిచేసిన ఏచూరి భారత రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

## బాబు గారూ.... మీ 'బ్రాండ్' నిలబెట్టుకోండి



### - కాంగ్రెస్ లీడర్ వైయస్ షర్మిల

అగ్ని న్యూస్, విజయవాడ :ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల.. తాజాగా సీఎం చంద్రబాబును ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో మారు మూల వారికి ఇంకా సాయం అందడం లేదని తెలిపారు. వారికి కూడా సాధ్యమైనంత వేగంగా సాయం అందించి.. మేలు చేయాలని .. మీ బ్రాండ్ నిలబెట్టు కోవాలని ఆమె సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో మీరు నేరుగా పర్యటించారు. మేం సంతోషించాం. కానీ, బాధితులకు అందుతున్న సాయంలో అనేక లోపాలు ఉన్నాయి. వాటిని సరిదిద్దాల్సిన అవసరం ఉంది అని షర్మిల పేర్కొన్నారు ప్రజల బాధలు వినని ప్రభుత్వాలు ఎల్లకాలం మనలేవని, దీనికి వైసీపీపాలనే ఉదాహరణ అని షర్మిల వ్యాఖ్యానించారు. ప్రస్తుతం అందుతున్న సాయం చాలా మందికి చేరడం లేదని.. వారంతా ఆకలి కేకలు పెడుతున్నట్టు తమకు తెలిసిందని షర్మిల చెప్పారు. అందరినీ ఆదుకునేందుకు మీ అనుభవాన్ని ఉపయోగించి.. మీరు సేవ చేయాలని కోరుతున్నామని తెలిపారు. "మంచి పరిపాలకుడిగా మీరు పేరుంది. దానిని నిలబెట్టుకోవాలని కోరుతున్నాం" అని అన్నారు. బుడమేరు వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు మరింత ప్రయత్నించాలని అన్నారు.

## తిరుమల వెంకన్న కు మొక్కు తీర్చుకున్న బీజేపీ నాయకులు కృష్ణారావు



అగ్ని న్యూస్, మార్కాపురం (సెప్టెంబర్ 12): నరేంద్ర మోడీ నేతృత్వంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం మరోమారు అధికారంలోకి రావాలని తిరుమల వెంకన్న స్వామికి మొక్కుకున్నా అని, అధికారంలోకి రావడం తో ఆ మొక్కు తీర్చుకున్నట్లు మార్కాపురం నియోజకవర్గ బీజేపీ ఇన్చార్జి పివి కృష్ణారావు తెలిపారు. గురువారం ఆయన కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. దర్శనం అనంతరం ఆయన మాట్లాడుతూ మరోసారి కేంద్ర,రాష్ట్రంలో కూడా ఎన్డీయే కూటమి అధికారంలోకి రావాలని మొక్కు కుని,మొక్కు తీర్చుకున్నట్లు తెలిపారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం రావాలని,అలాగే రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి విజయం సాధించాలని తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని వేడుకొనగా ధర్మం వైపు ఉన్న భగవంతుడు రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పాటు చేసి రాష్ట్ర అభివృద్ధికి బిజెపి పాటుపడుతుందని అన్నారు. మా కోరిక మన్నించి అభివృద్ధి కోసం డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పాటైన సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నానని ఆయన తెలిపారు.

# ఘనంగా కమలా హ్యాపీ హోమ్స్ గణనాథుని నిమజ్జనం



అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 12): పట్టణంలోని కమలా హ్యాపీ హోమ్స్ లో ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మీ గణపతి మహోత్సవాలు ఐదు రోజులు నియమ నిష్ఠలతో, భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. గురువారం నిమజ్జనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నిమజ్జనంలో భాగంగా స్నేక్ క్యాచర్ టీం సభ్యుడు నిరంజన్ సేవలను కమలా హ్యాపీ హోమ్స్ లోని సభ్యులు గుర్తించి అతనికి చిరు సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ కేశవరావు, డాక్టర్ పిచ్చి రెడ్డి, రావూరి సుబ్బారావు, జి. సుబ్రహ్మణ్యం, కే శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ బియ్యం రవాణాను అడ్డుకున్న టిడిపి నాయకులు



అగ్ని న్యూస్,కంభం(సెప్టెంబర్ 12) : పట్టణంలో అక్రమ రేషన్ బియ్యం రవాణాను టిడిపి నాయకులు, కార్యకర్తలు అడ్డుకున్నారు. గురువారం ఓ ఆటోలో అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తుండగా గుర్తించిన టిడిపి నాయకులు, కార్యకర్తలు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. ఆటోలో సుమారు 30 బస్తాలకు పైగా అక్రమంగా రేషన్ బియ్యం ఉన్నట్లుగా పోలీసులు గుర్తించారు.అర్ధవీడు నుంచి పెద్దారవీడుకు ఈ రేషన్ బియ్యం తరలిస్తున్నట్లుగా పోలీసులు తెలిపారు. అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న వారిపై కేసు నమోదు చేయడంతో పాటు ఆటోను అధికారులు సీజ్ చేశారు.



## మాజి సర్పంచ్ మీగడ చంద్రమ్మ దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న మాజి ఎమ్మెల్యే అన్నా



అగ్ని న్యూస్,పొదిలి(సెప్టెంబర్ 12): మండలం లోని మాధిరెడ్డిపాలెం గ్రామ మాజి సర్పంచ్ మీగడ చంద్రమ్మ దశ దిన కర్మ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అన్నా రాంబాబు పాల్గొన్నారు. చంద్రమ్మ చిత్రపటానికి పుష్పాలతో నివాళులర్పించారు. కార్యక్రమంలో పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిపిఎం నేత సీతారాం ఏచూరి కి ఘన నివాళి



అగ్ని న్యూస్, మార్కాపురం (సెప్టెంబర్ 12): సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంతాప సభ పార్టీ నాయకులు డి కె ఎం రఫీ అధ్యక్షతన మార్కాపురం సిపిఎం కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఏపియుడబ్ల్యుజే జిల్లా అధ్యక్షులు ఎన్ వి రమణ, యు టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఒద్దుల వీరా రెడ్డి లు మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం కోసం సిపిఎం లో చేరిన ఏచూరి తుది శ్వాస వరకు అదే పార్టీలో కొనసాగిన మహోన్నత వ్యక్తిత్వం ఆయనది అని అన్నారు. అట్టడుగు వర్గాల హక్కుల కోసం నిరంతరం రాజీలేని పోరాటాలను చేసిన నేత అని కొనియాడారు.దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన వ్యక్తి అని అన్నారు. అంతర్జాతీయంగా మేధావిగా పేరు గాంచిన గొప్ప నేత అని కొనియాడారు.ఏచూరి ఆశయాల కోసం నిరంతరం రాజీలేని పోరాటాలను కొనసాగించాలని పట్టణ పార్టీ కార్యదర్శి డి. సోమయ్య కార్యకర్తలకు పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గుమ్మా బాల నాగయ్య, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ జవ్వాజి రాజు తదితరులు పాల్గొన్నారు.



## లోక్ అదాలత్ ను కక్షి దారులు సద్వినియోగం చేసుకోవాలి



జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్

అగ్ని న్యూస్, ఒంగోలు (సెప్టెంబర్ 12): ఈ నెల 14 న జరిగే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో ఎక్కువ కేసులు డిస్పోజల్ అయ్యేలా కృషి చెయ్యాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశించారు. పోలీస్ అధికారులు తమ స్టేషన్ల పరిధిలోని కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, కుటుంబ తగాదాలు, భూ తగాదాలు, మోటార్ బైక్ యాక్సిడెంట్, చిట్ ఫండ్ వంటి కేసులు, ఇతర కేసులు లోక్ అదాలత్ ద్వారా పరిష్కారం అయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు. జాతీయ లోక్ అదాలత్ లో రాజీ పడదగిన కేసులను లిస్ట్ అవుట్ చేసుకోవాలని,ఇరువర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించాలని, కేసుల పరిష్కారానికి రాజీ మార్గం రాజ మార్గమని కక్షి దారులకు అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. వివిధ సందర్భాలలో పరస్పరం కేసులు పెట్టుకున్న ఇరు వర్గాల వారు సంవత్సరాల తరబడి కోర్టుల చుట్టూ తిరుగుతూ వారి ధనం,సమయాన్ని వృథా  అవ్వకుండా  పరస్పర అంగీకారంతో రాజీ చేసుకునే అవకాశం జాతీయ లోక్ అదాలత్ ద్వారా కల్పించబడి ఉందని,  కావున కక్షి దారులు ఈ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొవాలని ఎస్పీ  తెలియజేసారు.

## కన్న తండ్రి పై కొడుకు దాడి



అగ్ని న్యూస్,కంభం (సెప్టెంబర్ 12) :  కంభం మండలం తురిమెల్ల లో నంద్యాల గాలయ్య అలియాస్ దూదేకుల గాలయ్య (82) పై కన్న కొడుకు ఇటుక రాయి తో దాడి చేశాడు. స్థానికంగా ఉన్నవారు కంభం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. గాలయ్య  భార్య కు వెన్నుపూస ఆపరేషన్ జరగ్గా ఆమె మంచానికే పరిమితం అయింది. వీరికి ముగ్గురు కొడుకులు,ఒక కూతురు సంతానం.కాగా పెద్ద కొడుకు పెద్ద జామాల్ తురిమెల్ల లోనే ఉంటున్నాడు. రెండో కొడుకు ఆర్మీ రిటైర్డ్ అయి తిరుపతి లో ఉంటున్నాడు. మూడవ కొడుకు హైదరాబాదు లో నివాసం ఉంటుండగా,కుమార్తె కు వివాహం అయి అత్తారింటికి వెళ్ళింది. వృద్ధాప్యం లో ఉన్న తల్లిదండ్రుల తో పెద్ద జమాల్ తరచుగా గొడవ పడుతుండేవారని ,గురువారం ఇన్వర్టర్ బ్యాటరీ విషయంలో గొడవ పడుతూ తండ్రి పై కొడుకు దాడి చేశాడని సమాచారం .

